మహా సిటీ
# నమస్తే NRI .నెట్
World Digital News Portal For NRI Telugus
మే, 2023 సంపుటి 12 , సంచిక 12
www.namastenri.net
North America - Singapore - Dubai - UAE - Malaysia - Australia..etc




ఘనంగా తాల్ ఉగాది వేడుకలు 6వ పేజీలో...



మన సంస్కృతి సంప్రదాయాల వేడుక డిటిఎ ఉగాది ఉత్సవాలు 7వ పేజీలో...



ఆకట్టుకున్న మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్ 3వ పేజీలో...


TELUGU ASSOCIATION OF NORTH AMERICA
23rd TANA NATIONAL CONFERENCE
July, 7,8 & 9, 2023
Pennsylvania Convention Center, Philadelphia
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org
TANA CONFERENCE
PHILADELPHIA, JULY 7-9, 2023



తెలంగాణలో మ్యూజిక్ యూనివర్సిటీ 4వ పేజీలో...



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మహా సభలు 9వ పేజీలో...



ఆదిపురుష్ థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్ 13వ పేజీలో...




## FOR THE FIRST TIME EVER, 3 CLUBHOUSES AT DIFFERENT LEVELS

**THE WHITE GLOVES**
GROUND - 6TH FLOOR
51,200 Sq. ft. - Indoor & Outdoor Area

**UP & ABOVE**
14TH - 16TH FLOOR
14,040 Sq. ft. - Indoor & Outdoor Area

**THOUSANDS OF STARS**
47TH - 48TH FLOOR
34,389 Sq. ft. - Indoor & Outdoor Area

tadglobal.in

## THE HIGH POINTS OF THE TRILIGHT

**Two Swimming Pools**
Temp. controlled indoor pool & Infinity pool at Level 47.

**Atrium of Life**
A central courtyard with a waterbody and access to the basements.

**Double-Height Lobbies**
Stylishly designed 22 ft. high lobbies and extra amenities at the ground level.

**Smart Niche Lockers**
Smart niche lockers with digital lock boxes at the entrance of select units.

**Rooftop Tennis Court**
Take your game to new heights on our rooftop tennis courts.

**Vehicle-Free Podium Level**
Expertly planned traffic flow ensuring a vehicle-free podium level.

**Single Loaded Corridors**
Apartments strategically placed side by side on one side of the corridor ensuring utmost privacy.

**Parking Bays with Instrumental Music**
24/7 piped music in all basements making for a seamless approach to your abode.

2,888 Sq. ft. TO 5,777 Sq. ft. Apartment Sizes | 360° View from Central Courtyard | 78% Open Area | 10,111 Sq. ft. 11,333 Sq. ft. FROM 38th - 56th FLOOR Limited Edition Homes | Floor to Ceiling Windows* | TATA TATA PROJECTS P.M.C

*starting from -one feet above the finished floor level up to the beam bottom

**Experience Center** : Plot 1, Golden Mile, Kokapet, Hyderabad - 500 075, Telangana
**Corporate Office** : 1st Floor, K.V. Towers, Jubilee Enclave, Hitech City, Hyderabad - 500 081, Telangana

info@thetrilight.com | +91 63 09 03 03 03 | Follow us on: /thetrilight

CREDAI MEMBER
TS RERA
RERA NO: P02400005390

# హైదరాబాద్‌లో ప్రియాంకగాంధీ సభకు హోరెత్తిన జనం....

## కాంగ్రెస్ యువ సంఘర్షణ సభ విజయవంతం





తెలంగాణ మీకు నేల కాదు.. తల్లి వంటిది అని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. హైదరాబాద్‌లోని సరూర్ నగర్‌లో కాంగ్రెస్ నిర్వహించిన ' యువ సంఘ–ర్షణ సభ 'కు ముఖ్య అతిథిగా ప్రియాంక గాంధీ హాజరై తన ప్రసంగంతో అందరినీ ఆకట్టుకున్నారు. 'తెలంగాణ మీకు తల్లి వంటిది. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది. ఏ ఒక్కరో పోరాడితే తెలంగాణ రాలేదు. తెలంగాణ కోసం ఎందరో ఆత్మ బలిదానాలు చేశారు. మా కుటుంబం కూడా ఎన్నో త్యాగాలు చేసింది. ఆ బాధ ఏంటో మాకు తెలుసు. బలిదానాలు వృథా కాకూడదని ప్రతీ ఒక్కరూ ఆలోచించాలి' అని ప్రియాంక గాంధీ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఇవ్వాలనే నిర్ణయం అంత ఈజీగా చేసింది కాదు. తెలంగాణలో అధికారంలోకి రావాలని ప్రత్యేక రాష్ట్రం ఇవ్వలేదు. ప్రజల ఆకాంక్షల మేరకే సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారు అని అమె అన్నారు. కానీ వచ్చిన రాష్ట్రంలో నిధులు, నీళ్లు, నియామకాలు కల్వకుంట్ల కుటుంబానికే పరిమితం అయ్యాయని ఘాటుగా వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వంగా వ్యవహరిస్తోంది. బీఆర్ఎస్ నేతలు తెలంగాణ తమ జాగీరులా భావిస్తున్నారు" అని ప్రియాంక గాంధీ దుయ్యబట్టారు.

2018 ఎన్నికల్లో రూ.3016 నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేశారు. మరో పక్క పరీక్షల పేపర్లు లీక్ అవుతున్నాయని, పేపర్ లీక్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. 9 ఏళ్లలో ప్రభుత్వం ఒక్క యూనివర్సిటీ ఏర్పాటు చేయలేదని, యూనివర్సిటీలలో ఖాళీలను భర్తీ చేయలేదు. ప్రైవేట్ యూనివర్సిటీలకు మాత్రం అనుమతులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ప్రభుత్వ స్కూల్స్ చేరేవారి సంఖ్య తగ్గింది. బడ్జెట్‌లో విద్యకు కేటాయింపులు తగ్గించారని ధ్వజమెత్తారు. ప్రతి వ్యక్తిపై రూ.వేల అప్పులు మోపారని, ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తామని ప్రియాంకగాంధీ ప్రకటించారు. నన్ను మరో ఇందిర అంటారు. అలా అన్నప్పుడు నా బాధ్యత తెలుస్తుంది. 40 ఏళ్ల క్రితం చనిపోయిన ఇందిరమ్మను గుర్తు పెట్టుకున్న తెలంగాణ ప్రజలకు తప్పుడు హామీలు ఇవ్వలేనన్నారు. నిజాయితీగా మాట్లాడుతున్నానని .... పూర్తి బాధ్యతతో సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని.. అదే బాధ్యతతో యూత్ డిక్లరేషన్ ను ప్రకటిస్తున్నామన్నారు.

తమ ప్రభుత్వం వచ్చాక హామీలు నెరవేర్చలేకపోతే మా సర్కార్ను కూల్చేయండి. ఈ సభా వేదికపై ఉన్న నేతలంతా ఈ డిక్లరేషన్ను అమలు చేస్తారు" అని ప్రియాంక గాంధీ ప్రకటించారు. తెలంగాణను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రియాంక గాంధీ అన్నారు. త్వరలో తెలంగాణలో ఎన్నికలు జరగనున్నాయని చెప్పారు. ప్రభుత్వాన్ని ఎన్నుకునే సమయంలో ప్రజలు జాగ్రతగా ఉండాలని... ఆ చైతన్యంతోనే కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ప్రియాంకా గాంధీ తెలంగాణ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



## ఆకట్టుకున్న మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్..

మన్ కీ బాత్ విన్నవారంతా ఆ ప్రత్యేక క్షణాలను పంచుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ కోరారు. మోడీ నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమం ఇటీవలనే 100 ఎపిసోడ్‌లను పూర్తి చేసుకుంది. మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్ ను ట్యూన్ చేసిన భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ట్విట్టర్ లో పోస్టు చేశారు. ఇదిలా ఉంటే, మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్‌లో మోడీ మాట్లాడుతూ.. ఈ ప్రసారం కోట్లాది మంది భారతీయుల భావాలను వ్యక్తీకరిస్తుందని.. ఇది తాను ప్రజలకు ఎప్పుడూ దూరంగా ఉండననే విషయాన్ని నిర్ధారిస్తుందని చెప్పారు. "మన్ కీ బాత్" తనకు ప్రజలతో మమేకం కావడానికి ఒక పరిష్కారాన్ని ఇచ్చిందని.. ఇది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని తనకు ఆధ్యాత్మిక యాత్ర అని మోదీ అన్నారు. ఈ కార్యక్రమం కోట్లాది మంది భారతీయుల మన్ కీ బాత్"కి ప్రతిబింబం అని.. వారి భావాల వ్యక్తీకరణ అని చెప్పారు. స్వచ్ఛ్ భారత్" అయినా, "ఖాదీ" అయినా, "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" అయినా.. మన్ కీ బాత్‌లో లేవనెత్తిన అంశాలు ప్రజా ఉద్యమాలుగా మారాయని ప్రధాని మోదీ ప్రస్తావించారు. ఈ కార్యక్రమం తాను ప్రజల నుంచి ఎప్పటికీ విడిపోనని నిర్ధారిస్తుందని చెప్పారు. ఇక, 100వ ఎపిసోడ్ సమయంలో.. గత ఎపిసోడ్‌లో ప్రస్తావించినవారిలో కొంతమంది వ్యక్తులతో మోడీ టెలిఫోనిక్ సంభాషణ కూడా చేశారు.







## నూతన సచివాలయాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి కేసీఆర్

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సచివాలయ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ సచివాలయానికి చేరుకున్నారు. మేయిన్ గేట్ వద్ద సీఎం కేసీఆర్‌కు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అక్కడినుంచి నడుకుంటూ వెళ్లిన ముఖ్యమంత్రి యాగశాలను సందర్శించారు. యాగశాలలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం నూతన సచివాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారు.



## జులై 9న సికింద్రాబాద్ బోనాల ఉత్సవాలు

సికింద్రాబాద్ ఆషాడ బోనాల ఉత్సవాలు జులై 9 వ తేదీన నిర్వహించనున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని చెప్పారు. ప్రతి సంవత్సరం గోల్కొండ లో బోనాల ఉత్సవాలు ప్రారంభమై తర్వాత సికింద్రాబాద్ బోనాలు, ఓల్డ్ సిటీ బోనాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ సంవత్సరం సికింద్రాబాద్ బోనాల ఉత్సవాలు జులై 9వ తేదీన, 10 వ తేదీన రంగం (భవిష్యవాణి) నిర్వహిస్తున్నామని వివరించారు. మహంకాళి అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. అమ్మవారి బోనాల మరుసటి రోజు వివిధ వేషధారణలు, డప్పు చప్పుళ్ళు, కళాకారుల నృత్యాలతో నిర్వహించే ఫలహారం బండ్ల ఊరేగింపు ఉత్సవాలకే ప్రత్యేక శోభను తీసుకొస్తాయని అన్నారు.

# తెలంగాణలో మ్యూజిక్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తాం...

## ఇళయరాజా సమక్షంలో కేటీఆర్ ప్రకటన




తెలంగాణలో మ్యూజిక్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తామని మంత్రి కేటీఆర్ తెలిపారు. మే 6వ తేదీ శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో సంగీత దర్శకుడు ఇళయరాజాతో కలిసి 'మ్యూజిక్ స్కూల్' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇళయరాజాతో వేదిక పంచుకోవడం చాలా గౌరవంగా ఉందన్నారు కేటీఆర్. ఈ సినిమా దర్శకుడు ఐఏఎస్ పాపారావుతో తనకు 16 ఏళ్ల అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వం విధానాల రూపకల్పనలో పాపారావు భాగస్వామ్యం ఉందని తెలిపారు మంత్రి కేటీఆర్. ఐఏఎస్ పాపారావు సినిమా తీశానని చెప్పగానే ఆశ్చర్యపో యానని కేటీఆర్ చెప్పుకొచ్చారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఐదేండ్లు తెలంగాణ ప్రభుత్వానికి సలహాదారుడిగా పనిచేశారు. ఆయన సినిమా తీశానని చెప్పినప్పుడు ఆశ్చర్యపోయాను. పాటలు విన్నప్పుడు అద్భుతంగా అనిపించాయి. ఈ రోజు ఇళయారాజా గారితో ఈ వేదిక పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఓ మ్యూజిక్ యూనివర్సిటీ పక్కన నిల్చునే అవకాశం నాకు దక్కినట్లుగా భావిస్తున్నా. మన పిల్లలకు సైన్స్, ఇంజినీరింగ్, మ్యాథ్స్ గురించి చెబుతూ వాళ్లలో ఉండే సృజనాత్మక ప్రతిభను చంపేస్తున్నామని.. ఇదే అంశాన్ని ఈ సినిమాలో చూపించానని పాపారావుగారు నాతో చెప్పారు. దేశం ప్రగతిపథంలో ముందుకు సాగాలంటే సైన్స్, టెక్నాలజీతో పాటు క్రియేటివ్ ఫీల్డ్‌లో కూడా ఎదగాలి. నా కుమారుడు హిమాన్షు మూడు నెలల క్రితం 'గోల్డెన్ అవర్' అనే పేరుతో ఓ కవర్ సాంగ్ పాడాడు. అతని గాత్రం, ప్రతిభ చూసి నాకే ఆశ్చర్యమేసింది. ఎలాంటి శిక్షణ లేకుండానే చక్కగా పాడాడు. అలా ప్రతి ఒక్కరిలో అంతర్లీనంగా ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుంది. అంకితభావంతో సాధన చేస్తే అదే గొప్పతనాన్ని తెచ్చిపెడుతుంది.

స్పందించిన ఇళయరాజా.. తెలంగాణలో మ్యూజిక్ యూనివర్శిటీ ఏర్పాటుకు నేను ఒప్పుకుంటాను. కేటీఆర్ ప్రజలకు ఎంతో చేస్తున్నారు. ప్రజలు వచ్చి రాజును ఏం కావాలో అడిగేవారు.. మంత్రి వచ్చి ప్రజలను అడిగితే వద్దంటారా.. నా పేరు ఇళయరాజానే అయినా నేను ప్రజల్లో ఒక్కడిని. మ్యూజిక్ నేర్చుకున్న ప్రాంతంలో వైలెన్స్ ఉండదు.. ప్రేమ ఎక్కువగా ఉంటుంది. మ్యూజిక్ యూనివర్శిటీ ఏర్పాటైతే నాలాంటి చాలా మంది తయారవుతారు. ప్రపంచ దేశాల్లో మన దేశం నుంచి వెళ్లి చాలా మంది ప్రతిభ చూపిస్తున్నారు అని ఇళయరాజా అన్నారు. మ్యూజిక్ యూనివర్శిటీ ఏర్పాటుకు ఇళయరాజా అంగీకరించినందుకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే తెలంగాణలో మ్యూజిక్ స్కూల్, మ్యూజిక్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తామని కేటీఆర్ ఈ సందర్భంగా ప్రకటించారు.

# 'జగనన్నకు చెబుదాం' ప్రారంభం




ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ఎన్నో పాలనా సంస్కరణలు తీసుకువచ్చారు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. అలాగే ప్రస్తుతం ప్రజలకోసం మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 'జగనన్నకు చెబుదాం' పేరు తో ఓ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్ లాంఛనంగా ప్రారంభించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం కోసం ప్రత్యేకంగా 1902 టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. ప్రతి వినతి పరిష్కారమయ్యే వరకూ ట్రాకింగ్ చేస్తారు. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలను పొందడంలో ఎలాంటి సమస్యలున్నా తెలియచేయవచ్చన్నారు. సంక్షేమ పథకాలు, వైయస్ఆర్ పెన్షన్ కానుక, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ సేవలు పొందడంలో ఏమైనా అవాంతరాలు ఎదురైతే రైతన్నలు, అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, మరెవరైనా సరే 1902కు ఫోన్ చేసిన వారి సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చన్నారు.

రెవెన్యూ రికార్డులకు సంబంధించి ఏమైనా సమస్యలున్నా, ప్రభుత్వ సేవలకు సంబంధించి మరే ఇతర ఇబ్బందులున్నా జగనన్నకు చెబుదాం ద్వారా పరిష్కారం కోసం 1902 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలన్నారు. ఐవీఆర్ఎస్, ఎస్ఎంఎస్ ద్వారా పౌరులు ఎప్పటికప్పుడు తమ ఫిర్యాదుల స్థితి, పరిష్కారం గురించి తెలుసుకునే వీలుందన్నారు. ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లతో పాటు నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం పర్యవేక్షిస్తుందన్నారు. దీనికి ఏం చేయాలంటే మీ సమస్యను తెలియచేసేందుకు తొలుత 1902 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలన్నారు. మీ ఫిర్యాదు ను నమోదు చేసుకుని వైయస్ఆర్ (యువర్ సర్వీస్ రిక్వెస్ట్) ఐడీని కేటాయిస్తారన్నారు. మీ అర్జీ స్టేటస్ గురించి ఎప్పటికప్పుడు ఎస్ఎంఎస్ ద్వారా అప్‌డేట్ అందుతుంద న్నారు. సమస్య పరిష్కారం తర్వాత ప్రభుత్వ సేవలపై మీ అభిప్రాయాన్ని పంచుకోవాలని తెలిపారు.

## సిక్కులకు కార్పొరేషన్ ఏర్పాటు



ఆంధ్రప్రదేశ్‌లో సిక్కుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆమోదం తెలిపారు. గురుద్వారాలకు ఆస్తి పన్ను నుంచి మినహాయింపు కల్పించాలన్న సిక్కు మతపెద్దల విజ్ఞప్తిపై అప్పటికప్పుడు సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు గురుద్వారాలపై ఆస్తి పన్నును తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఏపీ స్టేట్ మైనార్టీస్ కమిషన్ సభ్యుడు జితేందర్‌జిత్‌సింగ్ నేతృత్వంలో సిక్కు మతపెద్దలు ముఖ్యమంత్రిని కలిశారు. శతాబ్దం క్రితం నుంచి సిక్కులు రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారని సిక్కుమత పెద్దలు తెలిపారు. సిక్కుల కోసం ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి నవరత్నాలను అందించాలని కోరగా ముఖ్యమంత్రి అందుకు అంగీకరించారు. గురుద్వారాల్లో పూజారులైన గ్రంథీలకు పూజారులు, పాస్టర్లు, మౌల్వీల మాదిరిగానే ప్రయో జనాలు కల్పించాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. గురునానక్ జయంతి రోజైన కార్తీక పౌర్ణమి నాడు సెలవురోజుగా ప్రకటించేందుకు అంగీకారం తెలిపారు. ఓ మైనార్టీ విద్యాసంస్థను నెలకొల్పేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే మంత్రివర్గ సమావేశంలో దీనికి సంబంధించి తీర్మానం కూడా చేస్తామని ప్రకటించారు.

#Raja4Secretary
#TeamKodali

మానవసేవే మాధవసేవ
ఇదే నేనెరిగిన పరమ సత్యం

సేవ కార్యక్రమాలు

తానా ద్వారా యువత కోసం వినూత్నంగా హైస్కూల్ విధ్యార్థులకు SAT/ACT కోచింగ్, పిల్లలకు మేధస్సు పెంపుదలకు ఉపయోగపడేలా వేలాది మంది పిల్లలకు తానా వేసవి శిక్షణ శిబిరం ద్వారా మ్యాథ్స్, సైన్స్, ఆర్ట్స్, చెస్ వంటి కర్యక్రమాలతో పాటు సి. పి. ఆర్. శిక్షణా శిబిరాలు, మెగా హెల్త్ క్యాంపుల నిర్వహణ సుమారు 2000 మందికి శస్త్ర చికిత్సలు, ఇంకా ఎంతోమందికి వైద్యసేవలు, పాఠశాలలను అభివృద్ధి, రోడ్డు సదుపాయాలు, విద్యుత్ సదుపాయాలు, విద్యాసౌకార్యాలు మెరుగు, ఇంటర్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు సహాయం అమెరికాలోనూ ఇండియాలోనూ వేలాది మంది పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లు, పాఠశాల సామాగ్రి పంపిణీ, తానా 5 కె రన్, సంక్రాంతి సంబరాలు, వాలీబాల్ పోటీలు, ఫుడ్ డొనేషన్, తానా చైతన్య స్రవంతిలో మహిళలకు కుట్టుమిషన్లు, ఇస్త్రీ పెట్టెలు, వ్యవసాయదారులకు రైతు రక్షణ కిట్లు, పవర్ స్ప్రేయర్ల పంపిణీ, పాడి పరిశ్రమకు వ్యవసాయ ఆధునిక యంత్రాలు, యోగా ధ్యాన శిబిరాలు, స్థానిక ఆహార కేంద్రాలకు విరాళాలు, అష్టావధానం, ఘంటసాల వర్ధంతి వంటి కార్యక్రమాల నిర్వహణ, 200 మంది పోచంపల్లి చేనేత కార్మికులకు ఆసు యంత్రాలు అందించడానికి విరాళాల సేకరణ, కోవిడ్ మహమ్మారి సమయంలో తెలుగు రాష్ట్రాల్లోని వేలాది మంది పేద ప్రజలకు భోజనం, నిత్యావసర వస్తువుల పంపిణీ,ఫ్రంట్ లైన్ వర్కర్లకు ఫుడ్ ప్యాకెట్ల పంపిణీ, అనాథ ఆశ్రమాలు, పాఠశలలోని పిల్లల కోసం దుప్పట్లు, నిరుపేద మహిళలకు చీరల పంపిణీ, పోలీసులకు ప్రజలకు హెల్మెట్ల విరాళం, చేనేత కుటుంబాలకు ఆర్థిక చేయూత.




నా లక్ష్యాలు

ప్రతిష్ఠాత్మకమైన తానా సంస్థ నిర్వహించే కార్యక్రమాలను తానా సభ్యులు అందరికీ నిబద్ధతతో పారదర్శకంగా తెలుయజేయడం

ఉత్తర ఆమెరికాలో తానా సభ్యులు ఆందరికీ ఎల్ల వేళలా అందుబాటులో వుండి. సభ్యుల అభిప్రాయలను సేకరించి. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను సమన్వయపరచడంలో దోహదపడడం

తానా సంస్థ మూలాలు. విలువలను కాపాడుతూ. సభ్యులు. పూర్వాధ్యక్షులు మరియు ప్రస్తుత నాయకత్వం సలహాలు. సూచనలతో. సంస్థ పనితీరును మరింత మెరుగు పరచడానికి. అందరికీ ఆమోదయోగ్యమైన విధానాలు ప్రణాళికలను రూపొందించడం.

నిర్వహించిన పదవులు

* 2021 - 23 తానా కమ్యూనిటీ సర్వీస్ కో ఆర్డినేటర్
* 2019 - 21 తానా రీజినల్ కో ఆర్డినేటర్,న్యూజెర్సీ
* 2017 - 19 తానా బ్యాక్‌ప్యాక్ కో చైర్

## మహా సిటీ

**RNI APTEL/2010/34498**

Voume:12 May : 2023 Issue: 12

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


# ఘనంగా తాల్ ఉగాది వేడుకలు

తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) ఉగాది వేడుకలు-2023 లండన్‌లోని సత్తావిస్ పటిదార్ సెంటర్‌లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో లండన్, పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న సుమారు వెయ్యి మంది తెలుగు వారితో ఘనంగా నిర్వహిం చారు. తాల్ కల్చరల్ సెంటర్ విద్యార్థులచే గణపతి పాట, భరతనాట్యం, కర్ణాటక సంగీత ప్రదర్శనలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఉగాది కోసం ప్రత్యేకంగా మూడు నెలలపాటు నిర్వహించిన సినీ నృత్య శిక్షణ శిబిరాలలో సుమారు వంద మంది చిన్నారులు, గృహిణులు, భార్య భర్తలు పాల్గొని, ఆ నృత్యాలను ఈ కార్యక్రమంలో ప్రదర్శించారు. అవి పెద్ద ఎత్తున ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సాంప్రదాయ, సినీ సంగీత నృత్యాలతో, విభిన్న కార్యక్రమాలతో వేదిక హోరెత్తింది. హాజరైన వారికి తెలుగు సాంప్రదాయ పద్ధతిలో ఉగాది మిఠాయిలు, రుచికరమైన వంటకాలు అరిటాకులో వడ్డించారు.

తాల్ వార్షిక పత్రిక మా తెలుగు ను సాయి కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయి కుమార్ తన 50 సంవత్సరాల సినీ ప్రస్థానాన్ని, తన జీవిత విశేషాలను ప్రేక్షకులతో పంచుకున్నారు. తన సినిమాలలో ప్రేక్షకాదరణ పొందిన డైలాగులు చెప్పి తెలుగువారిని, ప్రేక్షకుల్లో ఉన్న కొందరు కన్నడ వారికోసం కన్నడ డైలాగులు చెప్పి వారిని కూడా కేరింతలు కొట్టించారు. యూకేలో తెలుగు సంస్కృతిని పరిరక్షించడంలో, ప్రోత్సహించడంలో తాల్ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు.

తాల్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు, పద్మశ్రీ గ్రహీత, బ్రిటన్ ఓబీఈ గ్రహీత, KIMS ఉషా లక్ష్మి సెంటర్ ఫర్ బ్రెస్ట్ డిసీజెస్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘురాం పిల్లరిశెట్టికి అందించి సత్కరించారు. డాక్టర్ రఘురాం మాట్లాడుతూ ఈ పురస్కారం తన జీవితంలో ఎప్పటికీ మంచి జ్ఞాపకంగా గుర్తుండిపోతుందని అన్నారు. అలాగే 'తాల్' చేస్తున్న సేవా సాంస్కృతిక కార్యక్రమాలను కొనియాడారు. లండన్‌లోని హై కమిషన్ ఆఫ్ ఇండియా మినిస్టర్ (కోఆర్డినేషన్) దీపక్ చౌదరి ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసి, లండన్‌లో తాల్ తెలుగువారి కోసం చేస్తున్న కృషిని కొనియాడారు. అలాగే తెలుగు వారికి భారత దౌత్య కార్యాలయం తాల్ సమన్వయంతో సహకారం అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని గుర్తు చేశారు.

ప్రముఖ పర్వతారోహకుడు, ప్రపంచ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ అన్మిష్ వర్మ ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా భారతదేశం నుంచి విచ్చేశారు. తన ఎవరెస్టు శిఖరం ఎక్కినప్పటి అనుభవాలను, రణ విద్యలలో తను గెలుచుకున్న ప్రపంచ స్థాయి పథకాల ప్రక్రియలో ఎదుర్కొన్న సవాళ్లను వివరించి ప్రేక్షకులలో ముఖ్యంగా యువతలో స్ఫూర్తి నింపారు.ప్రముఖ యాంకర్, నటి శ్యామల, కెవ్వు కార్తీక్, RJ శ్రీవల్లి యాంకరింగ్ చేస్తూనే తమదైన శైలిలో ప్రేక్షకులను అలరించారు. నేపథ్య గాయకులు హారిక నారాయన్, అరుణ్ కౌండిన్యలు తమ ప్రసిద్ధ తెలుగు పాటలతో మైమరిపించడమే కాకుండా ఉర్రూతలూగించే పాటలతో ప్రేక్షకులతో పాటు చిందులు వేశారు. లండన్ బారో ఆఫ్ హన్స్లో మేయర్ రఘువీందర్ సింగ్ అతిథిగా విచ్చేసి, తాల్ క్రీడల పట్ల చేస్తున్న కృషిని ప్రత్యేకంగా కొనియాడారు.

ప్రతి సంవత్సరం తాల్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 20-20 క్రికెట్ పోటీలు, తాల్ ప్రీమియర్ లీగ్, ఈ సంవత్సరం ఫ్రైమ్ నార్త్ టీపీఎల్ 2023గా, మే 6 నుంచి మూడు నెలల పాటు నిర్వహించబోతున్నట్టు తెలియజేస్తూ టోర్నీకి సంబంధించిన పోస్టర్ని TPL కమిటీ ఆవిష్కరించింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ప్రేక్షకులకు, నిర్వాహక కమిటీకి, కళాకారులకు, వాలంటీర్లకు, తోటి సంస్థలు మరియు తోడ్పాటు అందించిన స్పాన్సర్‌లందరికీ తాల్ చైర్‌పర్సన్ భారతి కందుకూరి ధన్యవాదాలు తెలిపారు. తాల్ చైర్‌పర్సన్ భారతి కందుకూరి, వైస్-చైర్మన్ & కోశాధికారి రాజేష్ తోలేటి, ఇతర ట్రస్టీలు గిరిధర్ పుట్లూరు, అనిత నోముల, అనిల్ అనంతుల, రవీందర్ రెడ్డి గుమ్మకొండ, నవీన్ గాదంసేతి మరియు కిషోర్ కస్తూరి పాల్గొన్నారు. తాల్ ఉగాది-2023 కన్వీనర్ శ్రీదేవి అల్లెద్దుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది.






# మన సంస్కృతి సంప్రదాయాల వేడుక డిటిఎ ఉగాది ఉత్సవాలు




అమెరికాలో 46 ఏళ్ల చరిత్ర ఉన్న డిట్రాయిట్ తెలుగు సంఘం మన సాంస్కృతిక వారసత్వాన్ని జరుపుకోవడానికి ప్రతి ఏటా నిర్వహించినట్లు ఈ ఏడాది కూడా ఉగాది ఉత్సవాలు కార్యక్రమాన్ని అత్యంత అట్టహాసంగా నిర్వహించింది.

ఏప్రిల్ 29న జరిగిన ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి 2200 మందికి పైగా హాజరయ్యారు, 300 పైగా ప్రతిభావంతులైన పిల్లలు సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా ప్రముఖ గాయని శ్రీమతి సునీత మ్యూజికల్ లైవ్ కాన్సర్ట్ తోడు అవ్వటంతో ఉగాది ఉత్సవాలు అంగరంగ వైభవంతో ఆకాశాన్ని అంటాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రచయిత, మాజీ రాజ్యసభ సభ్యులు అయిన గౌరవనీయులు పద్మశ్రీ పద్మభూషణ్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ గారు హాజరై, తెలుగు పైన ఉన్న అపారమైన అనుభవం తో తనయొక్క ప్రసంగం ఇవ్వటం తో కార్యక్రమానికి వచ్చిన ప్రేక్షకులకు ఉత్తేజాన్ని చేకూర్చారు.

ఈ కార్యక్రమం వివరాలు లోకి వెళ్తే అత్యంత ప్రతిభావంతులైన పిల్లలు తమ యొక్క నాట్య, సంగీతం లతో మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమములు ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు, తదుపరి గాయని సునీత గారు కు గౌరవార్ధం శాలువాతో తెలుగు ఆడపడుచులు సన్మానం చేయబడింది. అనంతరం గాయని సునీత గారు తమ బృందం 7 నుంచి రాత్రి 12 వరకు పాటలతో డిట్రాయిట్ ప్రేక్షకులను అలరించారు. మన తెలుగు రుచులు జోడించి రుచికరమైన వంటలతో భోజనాలు ఏర్పాటు చెయ్యటం జరిగింది, ప్రతి ఒక్కరికి భోజనం అందేటట్లు డిటిఎ సంఘము చాలా జాగ్రత్తలు తీసుకోవటంతో వచ్చిన ప్రేక్షకులు చాల సంతోషం వ్యక్తం చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి తానా బృందం అంజయ్య చౌదరి లావు, హనుమయ్య బండ్ల, సునీల్ పంత్ర, శ్రీనివాస్ గోగినేని, శ్రీని లావు, రాజా కాసుకుర్తి, ఠాగూర్ మల్లినేని, ఉమా అరమాండ్ల కాటికి, జానీ నిమ్మలపూడి, నాగమల్లేశ్వర పంచుమర్తి, హాజరయ్యరు వీరితోపాటు %ణూూ% పూర్వ అధ్యక్షులు నీలిమ మన్నే, జోగేశ్వరరావు పెద్దిబోయిన, కోనేరు శ్రీనివాస్, వెంకట్ ఎక్క, రమణ ముద్దెగంటి, సుధీర్ బచ్చు, ద్వారకా ప్రసాద్ బొప్పన,సత్యం నేరుసు, సంతోష్ ఆత్మకూరి పాల్గొన్నారు మరియు సభా వ్యాఖ్యాత గ ఉదయ్ చాపలమడుగు వ్యవహరించటం జరిగింది .

అంతేకాకుండా, ప్రతీది సజావుగా జరిగేలా తెరవెనుక అవిశ్రాంతంగా పనిచేసిన ఈవెంట్ కోఆర్డినేటర్లు మరియు వాలంటీర్ అయిన కుసుమ కళ్యాణి అక్కిరెడ్డి, సుబ్రత గడ్డం, అర్చన చావళ్ల, ప్రణీత్ నాని, తేజ్ కైలాష్ అంగిరేకుల, దీప్తి చిత్రపు, స్వప్న ఎల్లెందుల, శృతి బుసరి, రాజా తొట్టెంపూడి, సంజు పెద్ది వారికీ DTA హృదయపూర్వక అభినందనలు

## గల్ఫ్‌లో... టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు గారి జన్మదిన వేడుకలు



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను గల్ఫ్ దేశాల్లోని టీడీపీ అభిమానులు, నేతలు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పార్టీ గల్ఫ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో సౌదీ అరేబియా, దుబాయ్, ఖతర్, బ్రహెయిన్, కువైత్, ఒమాన్, యూఏఈ దేశాలకు చెందిన టీడీపీ సానుభూతిపరులు పాల్గొని, అధినేత చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలను అట్టహాసంగా చేపట్టారు. గల్ఫ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం కాగా అందులో తెలుగు దేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి బుచ్చి రాంప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 2024లో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన అంశాలను చర్చించి పలు తీర్మానాలు రూపొందించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి అధినేతకు జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కువైత్ టీడీపీ ప్రెసిడెంట్ నాగేంద్రబాబు, వెంకట్ కోడూరి, మూరళీ మారోతూ, రహంతుల్లా షేక్.. యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్ నుండి ఖాదీర్ భాషా, విశ్వేశ్వరరావు, ముక్కు తులసీ కుమార్, నిరంజన్, ఖతర్ నుండి టీడీపీ నేతలు రమణయ్య, మలిరెడ్డి సత్య, నరేష్ మద్దిపాటి, రవి పొనుగుమాటి, విక్రమ్ సుకవాసి.. బ్రహెయిన్ టీడీపీ నేతలు... వీ. రఘునాథ్ బాబు, హరిబాబు, శివకుమార్, ఏ.వీ రావు, సతీష్ బొల్లా.. సౌదీ అరేబియా టీడీపీ సభ్యులు ఖల్లీద్ సైపుల్లా, భరధ్వాజ్ మాదాల, భాస్కర్ అడబాల, సారథి నాయుడు, శ్రీనివాసరావు కోగంటి, చంద్రశేఖర్.. ఒమన్ టీడీపీ సభ్యులు.. ఇమామ్ మోహద్, హరిబాబు నల్లి, సత్యశ్రీథర్ గారపాటి తదితరులు పాల్గొన్నారు.

## ఖతార్ లో ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు




ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత చంద్రబాబు నాయుడు 73 వ జన్మదిన వేడుకలు ఖతార్ తెలుగుదేశం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పెద్దఎత్తున తెలుగుదేశం కుటుంబసభ్యులందరు హాజరై కేకు కోసి జన్మదిన శుభాకాంక్ష లు తెలియచేసారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గొట్టిపాటి రమణయ్య మాట్లాడుతూ జగన్ అరాచక పాలనను అంతమొందించి ఎలాగైనా మన చంద్రబాబు గారిని మరల అధికారంలోకి తీసుకునివచ్చి మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలని కోరారు.












## యూకేలో పలు నగరాల్లో ఘనంగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు గారి జన్మదిన వేడుకలు

Hounslow, Birmingham, Eastham, ilford, Coventry, Luton, Leicester , Preston నగరాల్లో ఆయా నగరాల తెలుగు యువత వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి చంద్రబాబు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

సైకో పోవాలి సైకిల్ రావాలి అని నినదిస్తూ, చంద్రబాబు గారు మళ్ళీ సీఎం అవ్వాలని,ఆంధ్రప్రదేశ్ మళ్ళీ అభివృద్ధి బాట పట్టాలని ఆకాంక్షించారు.

ఎన్నారై టీడీపీ యూకే ప్రెసిడెంట్ పోపూరి వేణు మాధవ్, వైస్ ప్రెసిడెంట్ చక్రి మొవ్వ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి.

వేడుకల్లో టీడీపీ యూకే నాయకులు జైకుమార్ గుంటుపల్లి, సురేష్ కోరం, ప్రసన్న నాదెండ్ల, నరేష్ మల్లినేని,పాలడుగు శ్రీనివాస్, శ్రీకిరణ్ పరుచూరి, వాసు ఐనంపూడి, అమర్నాథ్ మన్నె , శ్రీనివాస్ లగడపాటి అలాగే ఆయా సిటీ తెలుగు యువత రవితేజ లింగ, శశాంక్ పెమ్మసాని, రవి నల్లమోతు, రాయుడి ఆదిత్య ,హరి, యుగంధర్ చింతలపూడి, గోపి భాష్యం, నరేంద్ర ములకలపల్లి, వినోద్ మాదాల పాల్గొన్నారు





తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (PCC) అధ్యక్షులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి


తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ బండి సంజయ్ కుమార్


తెలంగాణ ఆర్థికశాఖా మంత్రివర్యులు శ్రీ తన్నీరు హరీశ్ రావు


తెలంగాణ పంచాయత్ రాజ్ మంత్రివర్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు


ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ శ్రీ పయ్యావుల కేశవ్


భారత్ రాష్ట్ర సమితి (BRS) పార్టీ పార్లమెంట్ సభ్యులు శ్రీ నామ నాగేశ్వరరావు


ఆంధ్రజ్యోతి దినపత్రిక, ఏబిఎన్ న్యూస్ ఛానల్ అధినేత శ్రీ వేమూరి రాధా కృష్ణ


ప్రముఖ న్యూస్ ఛానల్ టీవీ5 అధినేత శ్రీ బొల్లినేని రాజగోపాల్ నాయుడు


విద్యావేత్త, విజ్ఞాన్ సంస్థల వ్యవస్థాపకులు శ్రీ లావు రత్తయ్య


ప్రముఖ సినిమా దర్శకులు అనిల్ రావిపూడి

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మహా సభలు జూలై 7,8,9 తేదీలలో ఫిలడెల్ఫియా లోని ఫోలోడల్ఫియా కన్వెన్షన్ సెంటర్ లో జరగనున్నాయి. 23 వ తానా మహా సభలకు రావలసిందిగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖులను తానా కాన్ఫరెన్స్ కన్వీనర్ రవి పొట్లూరి తానా ఫౌండేషన్ కార్యదర్శి శశికాంత్ వల్లేపల్లి, ఇండియా కోఆర్డినేటర్ వంశీ కోట తదితర తానా సభ్యులు కలిసి భారతదేశ రెండో అత్యున్నత రాజ్యాంగ పదవిని అలంకరించిన పూర్వ ఉపరాష్ట్రపతి గౌరవనీయులు శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారిని, భారతదేశ అత్యున్నత న్యాయస్థానం మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ నూతలపాటి వెంకట రమణ గారిని, అసఫ్ జాహీ వంశం తొమ్మిదో నిజాం నవాబ్ రౌనఖ్ యార్ ఖాన్ (ఎఆం ఎఆస్త్రప్రఅవం) గారిని భారతీయ రాష్ట్ర సమితి (దీ=ా) పార్లమెంటు సభ్యులు శ్రీ జోగినపల్లి సంతోష్ కుమార్ గారిని, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు, నంది అవార్డు గ్రహీత, నటకిరీటి డా. గద్దె రాజేంద్ర ప్రసాద్ గారిని మహా సభలకు రావలసిందిగా ఆహ్వానించారు.

# నాట్స్ తెలుగు సంబరాలకు భారీ ఏర్పాట్లు

నార్త్ అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) ఆధ్వర్యంలో మే 26 నుంచి 28వ తేదీ వరకు న్యూజెర్సీలోని న్యూ జెర్సీ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పొజిషన్ సెంటర్‌లో 7వ అమెరికా తెలుగు సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పేరెంట్స్ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం, అమెరికాలో నాట్స్ తెలుగమ్మాయి పేరుతో ఓ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీన్ నాట్స్ ముద్దుగుమ్మ, మిస్ నాట్స్ కిన్నెరసాని, మిసెస్ నాట్స్ కావ్యనాయకి పేరుతో పోటీలను వివిధ నగరాల్లో నిర్వహిస్తున్నారు. సంగీత దర్శకులు మణిశర్మ, థమన్‌లు తమ సంగీతంతో నాట్స్ సంబరాల్లో ప్రేక్షకులను అలరించనున్నారు. ఎలిజియం బ్యాండ్ కూడా సంగీతంతో యువతను ఉర్రూతలూగించనున్నది.

ఈ సంబరాలకు గెస్ట్ ఆఫ్ హానర్లుగా జయసుధ, సాయి కుమార్, ఎ. కోదండరామిరెడ్డి, చంద్రబోస్, అలీ, బి. గోపాల్, కిషోర్ కోటపల్లి వస్తున్నారు. టాలీవుడ్ అట్రాక్షన్స్‌గా మణిశర్మ, తమన్, శివమణి, గీతామాధురి, శ్రీకృష్ణ, పృథ్వీ, పార్థునేమాని, సింహ, హెబ్బా పటేల్, ఫరియా అబ్దుల్లా, గోపిచంద్ మలినేని, బాబి, ఆది సాయికుమార్, అవసరాల, హిమజ, శివజ్యోతి, జోర్దార్ సుజాత, వి.జె. సన్ని, రాకేష్, గంప నాగేశ్వరరావు తదితరులు వస్తున్నారు. ఈ తెలుగు సంబరాలకు పలువురు సాహితీవేత్తలు కూడా హాజరవుతున్నారు. కళ్యాణి ద్విభాష్యం, జ్యోతిర్మయి కొండవీటి, రామ జోగయ్య శాస్త్రి, జొన్నవిత్తుల, సిరాశ్రీ, మీగడ రామలింగశాస్త్రి తదితరులు వస్తున్నారు. దీంతోపాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, శ్రీనివాస కళ్యాణం వంటివి ఉంటాయి. వాలీబాల్, టెన్నిస్ టోర్నమెంట్ వంటి క్రీడా పోటీలను కూడా సంబరాలను పురస్కరించుకుని ఏర్పాటు చేశారు.

**కాన్సాస్‌లో నాట్స్ తెలుగమ్మాయి**

అమెరికాలో తెలుగువారి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తాజాగా కాన్సస్ లో "నాట్స్ తెలుగమ్మయి" పోటీలు ఘనంగా నిర్వహించింది. ఈ పోటీల్లో భాగంగా బాలికలు,మహిళలు ఆట,పాటలతో ఉత్సాహాన్ని నింపారు.ఇందులో శాస్త్రీయ నృత్యాలు, జానపద నాట్యాలు,ఏకపాత్రాభినయం,టాలీవుడ్ డ్యాన్సులు,పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే అలనాటి మేటి తెలుగు సినీతారలైన జమున, సూపర్ స్టార్ కృష్ణలను గుర్తు చేసుకుంటూ వారికి నివాళిగా ప్రదర్శించిన నృత్యాలకు మంచి స్పందన లభించింది. 'విశ్వమోహన్ అమ్ములు' మహిళ సంబంధించిన పాత పాటలు పాడి మంత్ర ముగ్ధుల్ని చేసారు. అమెరికాలో పుట్టి పెరిగిన పిల్లలకి, మహిళలకి మన సంస్కృతి, సంప్రదాయాలు తెలియచేయడమే లక్ష్యంగా నాట్స్ తెలుగమ్మాయి కార్యక్రమాన్ని జాతీయ స్థాయి–ంలో నిర్వహిస్తోంది. తెలుగు భాష, మన కట్టు,బొట్టు, తెలుగుతనం రేపటి తరానికి అలవరచడం కోసం "నాట్స్ తెలుగమ్మయి" పోటీలు దోహదపడుతున్నాయి. ఈ పోటీల్లో భాగంగా, "ముద్దుగుమ్మ(18 సంవత్సరములలోపు)", "కిన్నరసాని (19ం సంవత్సరములు)""కావ్యనాయకి (19 సంవత్సరములు పైబడిన వివాహిత)" మహిళలకి వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఎంతోమంది మంది మహిళలతో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతిభ, సంస్కృతి మీద అవగాహన,రూపకాలు,ఆటపాటలు, భగవద్గీత పఠనం లాంటి ఎన్నో అంశాలు ఉన్నాయి. కాన్సాస్ లో విజేతలకి జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే అర్హత లభించింది. న్యాయ నిర్ణేతలుగా 'చైతన్య రంగిని','రేణుక గుమ్మడిపూడి','రమాదేవి' కీలక పాత్ర పోషించారు.

తెలుగమ్మాయి కార్యక్రమాన్ని నాట్స్ నేషనల్ కోఆర్డినేటర్ వెంకట్ మంత్రి, రవి గుమ్మడి పూడి, నాట్స్ కాన్సస్ చాప్టర్ కోఆర్డినేటర్ ప్రసాద్ ఇసుకపల్లి ఆధ్వర్యంలో దిగ్విజయంగా నిర్వహించారు. "నాట్స్ తెలుగమ్మయి" పోటీల నిర్వహణకు ఈవెంట్ కో ఆర్డినేటర్‌గా పార్వతి చిల్లర వ్యవహరించారు. రవి ఆయాసల, వెన్నెల నీతిపూడిలు తెలుగమ్మాయి కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు.. రాధికా మంత్రి, రమాదేవి పొట్టం, సాయిరాం గంగ్రోతుల, వేణు రవికాంత్ గార, మదన్ సానీ,విజయ్ రంగిని, సూర్య కాగడం,వెంకట్ వల్లూరిపల్లి, సౌజన్య రావు,శ్రీనివాస్ అబ్బూరి, రిత్విక్ అమ్మిరెడ్డి, చైతలీక మంత్రి,చరని రంగిని,రామ్ సంగేమ్,జావిద్ మహ్మద్ తదితరులు ఈ ఈవెంట్ విజయంలో క్రియాశీలక పాత్ర పోషించారు.




కాన్సస్ నాట్స్ తెలుగమ్మాయి విజేతల్లో చిట్టి చిలకమ్మ విభాగంలో అక్షర రేపల్లె, మీనాక్షి అయ్యలసోమయాజుల, రిత్వి మహంకాళి, లౌక్య జమిలి ఉన్నారు. నాట్స్ కాన్సస్ ముద్దుగుమ్మ విభాగంలో క్రిష కరే, సాయి సాత్విక చాడ, సాయి స్వప్నిక చాడ, అక్షర బొగ్గవరపు విజేతలుగా నిలిచారు. మిసెస్ నాట్స్ కాన్సస్ కిన్నెరసాని విభాగంలో విజేతలుగా శ్రీనిధి రావు, మిసెస్ నాట్స్ కాన్సస్ కావ్యనాయకి విభాగంలో సోనాలిక పడాల, నీలిమ పుండ్ల, సౌమ్య గిరి నిలిచారు.

కాన్సస్ నాట్స్ జాయింట్ కోఆర్డినేటర్ 'గిరి చుండూరు, నాట్స్ కాన్సస్ కార్యవర్గం సభ్యులు భారతి రెడ్డి, శ్రీనివాస్ అబ్బూరి, శ్రీనివాస్ దామ,కమలాకర్ అనంతనేని, సంతోష్ తల్లాప్రగడ, ప్రకాష్ కుట్టి, భారతి రెడ్డి రియల్ ఎస్టేట్, మంత్రి ఇంక్, ఓటీఎస్ఐ,కృష్ణ రియాలిటీ,సోహమ్ సిస్టమ్స్, పక్షి మీడియా, చింకా స్కూల్ ఆఫ్ డ్యాన్స్, కమ్యూనిటీ లెండింగ్ అమెరికా, స్వప్నింగ్ శ్రీ స్థానిక భారతీయ తదితరులు నాట్స్‌కు తమ వంతు విరాళాలు అందించడంతో పాటు పూర్తి సహకారం అందించి ఈవెంట్‌ను జయప్రదం చేశారు.

కాన్సస్‌లో తెలుగమ్మాయి కార్యక్రమం విజయవంతం చేయడంలో పనిచేసిన ప్రతి ఒక్కరికి నాట్స్ చైర్ విమెన్ అరుణ గంటి, నాట్స్ అధ్యక్షులు బాపయ్య చౌదరి(బాపు) నూతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**అమెరికాలో ఒక్కటవుతున్న భీమవరం**

నాట్స్ అమెరికా తెలుగు సంబరాల్లో ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కాలేజీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

అమెరికాలో ఇప్పుడు తెలుగువారు ఎక్కడున్నా ఐకమత్యంతో ముందుకు సాగేందుకు ప్రయత్నిస్తున్నారు. తాజాగా ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన ఎస్ఆర్‌కెఆర్ పూర్వ విద్యార్థులంతా మనమంతా ఒక్కటే అంటూ కొత్తగా ఓ సంఘాన్ని ఏర్పాటు చేశారు. (ఎస్ఆర్‌కెఆర్ఈసీ అలంనై అసోషియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా) సానా పేరుతో ఓ సంఘాన్ని ఏర్పాటు చేశారు. భీమవరంలో ఎస్ఆర్‌కెఈసీకి దాదాపు 43 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ కాలేజీలో చదువుకున్న విద్యార్థులు అమెరికా, యూకే తోపాటు అనేక దేశాల్లో ఉన్నత ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డారు. ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న ఎస్ఆర్‌కెఈసీ పూర్వ విద్యార్థులంతా సానా పేరుతో ఓ సంఘంగా ఏర్పడ్డారు. ఈ క్రమంలోనే మే నెల 27 తేదీన నాట్స్ అమెరికా తెలుగు సంబరాల్లో ఎస్ఆర్‌కెఈసీ పూర్వ విద్యార్థులంతా సమావేశం కావాలని నిశ్చయించుకున్నారు. అమెరికాలో ఉంటున్న ఎస్ఆర్‌కెఈసీ పూర్వ విద్యార్థులంతాక సానా సంఘంలో సభ్యులుగా చేరి నాట్స్ అమెరికా తెలుగు సంబరాలకు విచ్చేయాలని సానా తెలిపింది. భీమవరం అనుభవాలను పంచుకోవడానికి.. కాలేజీ మధురానుభూతులను గుర్తు చేసుకోవడానికి ఇది చక్కటి అవకాశమని సానా ఓ ప్రకటనలో తెలిపింది.



# సింగపూర్‌లో వైభవంగా వాసవి జయంతి

వాసవి క్లబ్ మెర్లయన్ సింగపూర్ ఆధ్వర్యంలో సింగపూర్‌లోని ఆర్యవైశ్యులు శ్రీ వాసవి మాత జయంతిని ఘనంగా నిర్వహించారు. చైనా టౌన్‌లోని శ్రీ మారియమ్మన్ ఆలయంలో ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరుపుకొన్నారు. వాసవి జయంతితో పాటు విసిఎంఎస్ పదో వార్షికోత్సవ సంబరాలను సైతం ఇదే సమయంలో జరుపుకోవడం విశేషం. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు అలరించాయి. ఈ వేడుకల్లో దాదాపు 350మందికి పైగా ఆర్యవైశ్యులు పాల్గొని తమ భక్తిప్రపత్తులు చాటుకున్నారు. ఎప్పటిలాగే వాసవి అమ్మవారికి కుంకుమార్చన, అలంకార పూజ, రథయాత్ర తదితర ఆధ్యాత్మిక సేవలో పాల్గొని తెలుగు సంప్రదాయ భోజన, తీర్థప్రసాదాస్వీకరించి తరించారు. ఆర్యవైశ్య కుటుంబాలకు చెందిన అనేకమంది ఔత్సాహిక కళాకారులు తమ కళా ప్రతిభతో ఈ కార్యక్రమానికి మరింత వన్నె తీసుకొచ్చారు.

ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన శ్రీ మరియప్పన్ ఆలయం వైస్ చైర్మన్ బొబ్బ శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. విసిఎంఎస్ కార్యనిర్వాహక బృందానికి చెందిన నాగరాజు కైల, నరేంద్ర కుమార్ నారంశెట్టి, సరిత విశ్వనాథన్, ముక్క కిషోర్ వేదికపై ఆసీనులయ్యారు. సింగపూర్‌లో తొలిసారి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జీవిత చరిత్రను దృశ్య శ్రవణ మాధ్యమాల సహాయంతో నాటక రూపంలో ప్రదర్శించారు. వాసవి మాత నాటక రూపానికి మూల ప్రతిపాదనను చైతన్య రాజా బాలసుబ్రహ్మణ్యం చేయగా, కథ కూర్పు, సంభాషణలు ఫణీష్ ఆత్మూరి వెంకట రామ సమకూర్చారు. కిషోర్ కుమార్ శెట్టి దర్శకత్వం వహించారు. అంతేగాక యువ కళాకారులు కుమారి అక్షర శెట్టి మాడిచెట్టి, చిరంజీవి ముక్తిధ, చిరంజీవి ఉమా మోనిష నంబూరిల భరతనాట్య ప్రదర్శనలు, చిన్నారి తన్వి మాదారపు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం తదితర సాంప్రదాయ నృత్య కళారీతులు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# సింగపూర్‌లో ఘనంగా మేడే దినోత్సవం







మే దేను పురస్కరించుకుని సింగపూర్‌లో కార్మిక దినోత్సవ వేడుకలను సింగపూర్ తెలుగు సమాజం నూతన కార్యవర్గం బొమ్మారెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో మే దే వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక తెరుసన్ రిక్రియేషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాటలు, డ్యాన్స్, మ్యూజిక్, వెంట్రిలాక్విజం, మెంటాలిజం, లేజర్ షో వంటి వివిధ వైవిధ్యభరితమైన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. దాదాపు 700 మంది పాల్గొన్న ఈ కార్యక్రమానికి తెలంగాణ ఎమ్మెల్సీ, ప్రజా కవి గోరటి వెంకన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వెంకన్న తన పాటలు, మాటలతో సభికులను ఉత్తేజపరుస్తూ అలరించారు. ప్రముఖ జానపద గాయని చైతన్య తనదైన రీతిలో జానపద గీతాలతో అలరించారు. వైవిధ్య కళాకారుడు రవి.. పిల్లల్ని, పెద్దల్ని తన మాయాజాలంతో మంత్ర ముగ్ధులను చేశారు. ఆ తర్వాత డ్యాన్స్‌లు, పాటలు, వినోదభరిత కార్యక్రమాలతో పలువురు శ్రామిక సోదరులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్మిక సోదరుల కోసం 3 వారాంతాల్లో నిర్వహించిన క్రికెట్, వాలీబాల్ పోటీలు అందరినీ ఏకతాటిపైకి తెచ్చాయి. పోటీల్లో గెలిచిన వారికి గోరటి వెంకన్న చేతులమీదుగా బహుమతులు, ప్రైజ్ మనీ అందజేశారు.

# అట్లాంటా లో తానా థీం తానా కిక్ ఆఫ్ పోటీలు




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA) 23 వ తానా మహా సభల్లో భాగంగా నిర్వహిస్తున్న థీమ్ తానా కిక్ ఆఫ్ పోటీలు వీక్షకులను అలరించాయి. అన్ని విభాగాల్లో దాదాపు 112 మంది పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ రఘు కుంచె పోటీ దారులను మారియు విజేతలను అభినందించారు.

దాదాపు 10 గంటల పాటు సాగిన ఈ ప్రోగ్రామ్ కు అట్లాంటా లో ఉంటున్న తెలుగు వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తానా అట్లంటా నాయకులను, TAMA, న్యాయ నిర్ణేత లకు, స్పాన్సర్స్ కు సహకరించిన అందరికీ తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి ధన్యవాదాలు తెలియజేశారు.

సహకరించిన TV తెలుగు , ఫుడ్ స్పాన్సర్స్ తెలుగు ఫుడ్స్, మదన్ మల్లిక్ మేదరమెట్ల, భరత్ మద్దినేని, మధుకర్ యార్లగడ్డ, మురళి బొడ్డు, బాంబే లౌంజ్, asdure గురు, నవీన్ సామినేని, రవికిరణ్ వద్దేమను ఫొటో గ్రాఫర్స్, ఈవెంట్ ఆర్గనైజర్, ధన్యవాదాలు తెలిపారు.

## తానా - తెలుగు పరివ్యాప్తి కమిటీ' ఆధ్వర్యంలో 'కథా కేళి' కథలు చెప్పే పోటీలు




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తెలుగు భాష, సాహిత్యం మరియు పరివ్యాప్తి పై చేస్తున్న కృషి అనిర్వచనీయం. అమెరికాలో నివసిస్తున్న పిల్లలు మరియు పెద్దలకు తెలుగు భాష పై మక్కువ , పటిష్ఠత, అభిరుచి పెంచడంతో పాటు పిల్లలకు భావ ప్రకటన పెంపుదల కోసం 'తానా - తెలుగు పరివ్యాప్తి కమిటీ' ఆధ్వర్యంలో 'కథా కేళి' కథలు చెప్పే పోటీలు' నిర్వహిస్తున్నాం. కథలు చెప్పడం మన ప్రాచీన సంస్కృతి, ఈ 'కథా కేళి' పోటీలకు నమూనా గా 100 చిట్టి నీతి కథలను అందరూ సులువుగా చదివి, పోటీకి ప్రిపేర్ అవ్వడానికి, మీకు ఒక .%జూ౦ట% పుస్తక రూపంలో పొందుపరచి ఇస్తాము. ఈ పోటీల్లో, ఉత్తర అమెరికాలో నివసిస్తున్న వారు ఎవరైనా పాల్గొనవచ్చును. ఈ పోటీలలో మీతో పాటు మీ పిల్లలను ప్రోత్సహించి భాగస్వాములు చేయవలసిందిగా కోరుచున్నాము.



## గల్ఫ్‌లోని దోహా ఖతర్ లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గల్ఫ్‌లోని దోహా ఖతర్ లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ ఖతర్ శాఖ అధ్యక్షుడు శ్రీధర్ అబ్బాగౌని ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీధర్ అబ్బాగౌని మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో 22 ఏండ్ల పార్టీ ఆవిర్భావం 9 ఏండ్ల ముఖ్యమంత్రిగా ప్రగతి ప్రస్థానం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు, దేశంలో గుణాత్మక మార్పు కోసం చేస్తున్న ప్రయత్నాలకు ఇతర రాష్ట్రాల నుంచి బీఆర్ఎస్ ప్రజాదరణ, మద్దతు వస్తుందన్నారు. సీఎం కేసీఆర్ లాంటి నాయకుడు దేశానికి అవసరమని దేశ ప్రజలు కోరుకుంటున్నారని వెల్లడించారు. కాళేశ్వరం, మిషన్ కాకతీయ వంటి ప్రాజెక్టులతో పాటు రైతు బంధు, రైతు బీమా,దళిత బంధు,వృద్ధులకు పింఛన్లు, మహిళా సంక్షేమం, షాదీ ముబారక్, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి , రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్, వితంతువులు, దివ్యాంగులకు ఎన్నో పథకాలతో పేదలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

# అమెరికాలో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి

ఫ్లోరిడా రాష్ట్రంలోని జాక్సన్ విల్లే నగరంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా 12వ మహానాడు జరిగింది. జాక్సన్ విల్లే ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షులు ఆనంద్ తోటకూర ఈ




కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. గుంటూరు మిర్చి యార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. శ్రీశ్రీ జయంతిని పురస్కరించుకుని మహాప్రస్థానంలోని గేయాలను గుర్తుచేసుకుంటూ ఆయనకు నివాళులు అర్పించారు. మహానాడును పురస్కరించుకుని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఆన్ లైన్ ద్వారా ప్రసంగించారు. ఈ సందర్భంగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడారు. 'తెలుగువారికి గుర్తింపు, గౌరవం తీసుకువచ్చిన ఎన్టీఆర్ జయంతి మే 28న ప్రభుత్వపరంగా నిర్వహించాలి. సినీ, రాజకీయ రంగంలో ఆయన ధృవతారగా వెలుగొందారు. రాజమహేంద్రవరంలో మే 27, 28,29 తేదీల్లో మహానాడు జరగనుంది. ఈ కార్యక్రమానికి ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున హాజరుకావాలి..' అని బుచ్చయ్య చౌదరి పిలుపునిచ్చారు. ఆ తర్వాత ప్రసంగించిన అయ్యన్నపాత్రుడు.. బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు.. 9 నెలల్లోనే పార్టీని స్థాపించి అధికారం చేపట్టడం ద్వారా చరిత్రలో నిలిచిపోయారని ఆయన స్పష్టం చేశారు. పేద ప్రజల కోసం సంక్షేమానికి రూపకల్పన చేశారన్నారు. నేడు దేశంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలన్నింటికి ఎన్టీఆరే ఆద్యుడని గుర్తు చేశారు.

## ఖతార్‌లో వేడుకగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు




ఆంధ్ర కళావేదిక ఖతార్ ఆధ్వర్యంలో నటసార్వభౌమ నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలు మే 5న దోహాలోని లా సిగాలే హోటల్‌లో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందమూరి తారక రామారావు నట వారసుడు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ హాజరయ్యారు.

# ఆదిపురుష్ థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్



భారతీయ పౌరాణిక ఇతిహాసం రామాయణం ఆధారంగా రూపొందిస్తున్న చిత్రం ఆదిపురుష్. ప్రభాస్ టైటిల్ రోల్‌ని పోషిస్తుండగా, సీత పాత్రలో కృతిసనన్ నటిస్తున్నది. ఓంరౌత్ దర్శకత్వం వహిస్తున్నారు. బాలీవుడ్ నటుడు సైఫ్‌అలీఖాన్ ప్రతినాయకుడు లంకేష్‌గా కనిపించనున్న ఈ చిత్రంలో సన్నీ సింగ్, దేవదత్త నాగే, వత్సల్ సేన్, సోనాల్‌చౌహాన్ ఇతర ప్రధాన పాత్రల్ని పోషించారు. ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇది నా రాముడి గాథ. ఆయన మనిషిగా పుట్టి భగవంతుడైన మహానీయుడు. ఆయన జీవితం ధర్మానికి, సన్మార్గానికి నిదర్శనం. ఆయన నామం రాఘవ. ఆయన ధర్మం అధర్మానికి ఉన్న అహంకారాన్ని అంతం చేసింది. ఇది రఘునందనుడి గాథ అంటూ రామదూత హనుమంతుడి మాటలతో ట్రైలర్ ఆసక్తికరంగా మొదలైంది.
అనంతరం సీతాపహరణం, వానరసేనతో శ్రీరాముడు లంకపై యుద్ధానికి బయలుదేరడం, రామరావణ యుద్ధం వంటి ఘట్టాలతో ట్రైలర్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారు. సీత నాకు ప్రాణమే అయినా..ప్రాణం కంటే మర్యాదే ముఖ్యం అంటూ రాఘవుడి పాత్రలో ప్రభాస్ పలికిన సంభాషణలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఆధునిక సాంకేతిక హంగులతో విజువల్ ఫీస్ట్‌లా ట్రైలర్‌ను రూపొందించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: కార్తీక్ పల్నాని, సంగీతం: అజయ్-అతుల్, నిర్మాతలు: టీ సిరీస్ భూషణ్ కుమార్, యూవీ క్రియేషన్స్, దర్శకత్వం: ఓంరౌత్. . జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకురానుంది.

---

# కేరళ స్టోరితో మారిన లక్కు....




సినిమారంగంలో టర్నింగ్ పాయింట్‌గా ఒక్కో సినిమా నిలుస్తుంది. అలాంటి సినిమాతో వారి స్థాయి ఒక్కసారిగా హై రేంజ్ కు వెళ్ళిపోతుంది. నార్మల్ స్థాయి నుంచి హై రేంజ్ స్థాయికి తీసుకెళ్ళే ఓ సినిమా దొరికినా చాలని హీరోలు, హీరోయిన్‌లు కోరుకుంటారు. హార్ట్ ఎటాక్ మూవీతో టాలీవుడ్ లోకి అడుగు పెట్టిన అందాల భామ ఆదాశర్మ. ఈ అమ్మడు అంతకు ముందే బాలీవుడ్ లోకి అడుగుపెట్టి మూడు సినిమాలు చేసింది. పూరి జగన్నాథ్ దృష్టిలో పడటంతో హార్ట్ ఎటాక్ తో టాలీవుడ్ కి పరిచయం చేశారు. ఆ మూవీ ఎవరేజ్ టాక్ తెచ్చుకుంది. ఇక రెండో మూవీ సన్నాఫ్ సత్యమూర్తిలో ఆమె ఒక హీరోయిన్ గా నటించిన అంతగా ప్రాధాన్యత లేని పాత్ర కావడం విశేషం.

## తమిళనాడులో మల్టీప్లెక్స్ లలో కేరళ స్టోరీ బ్యాన్?

తమిళనాడులోని మల్టీప్లెక్స్ లలో 'ది కేరళ స్టోరీ' చిత్ర ప్రదర్శనలు నిలిచిపోయాయి. చెన్నై, కోయంబత్తూర్, మధురై, సేలం తో పాటు పలు ముఖ్యనగరాల్లోని మల్టీప్లెక్స్ లలో షో లను యాజమాన్యాలు రద్దుచేశాయి. థియేటర్ల వద్ద శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందనే కారణంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తమిళనాడు మల్టీప్లెక్స్ అసోసియేషన్ వెల్లడించింది. 'ది కేరళ స్టోరీ' సినిమా వివాదాస్పదమైన నేపథ్యంలో.. ఈ సినిమాను బ్యాన్ చేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా కొన్నిరోజులుగా నిరసనలు జరుగుతున్నాయి. అందుకే చిత్ర ప్రదర్శనను నిలిపివేస్తున్నట్లు అసోసియేషన్ ప్రకటించింది.

తరువాత సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ లో సెకండ్ లీడ్ గా చేసింది. దాంతో ఆమె క్యారెక్టర్ ఆర్టిస్ట్ రేంజ్ కి పడిపోయింది అనే టాక్ వచ్చింది. అయితే అడవి శేష్ తో చేసిన క్షణం మూవీ ఆమెకి బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చింది. మూవీలో ఆమె పెర్ఫార్మెన్స్ తో మెప్పించింది. అయినా కూడా తరువాత ఆశించిన స్థాయిలో ఆమెకి గుర్తింపు రాలేదు. అయితే హిందీలో మాత్రం ఆదాశర్మ రెగ్యులర్ గా సినిమాలు చేసుకుంటూ వస్తోంది. కాగా హీరోయిన్ గా పర్వాలేదనే రేంజ్ లోనే ఆమె ఇమేజ్ ఉన్నప్పటికీ పాపులర్‌గా మాత్రం లేదు. సోషల్ మీడియాలో కూడా ఈ బ్యూటీ యాక్టివ్ గా ఉంటూ తన అప్డేట్స్ తో ఫాలోవర్స్ కి ఎంటర్టైన్ మెంట్ అందిస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ ది కేరళ స్టొరీ మూవీలో లీడ్ రోల్ లో నటించింది. ఫిమేల్ సెంట్రిక్ కథాంశంతో లవ్ జిహాద్ కాన్సెప్ట్ తో ఈ సినిమా తెరకెక్కి అనేక వివాదాల నడుమ ప్రేక్షకుల ముందుకి వచ్చింది. ఒక బీజేపీ వ్యతిరేక పార్టీలు అలాగే ముస్లిం కమ్యూనిటీ అంతా కూడా ఈ సినిమాని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అయితే బీజేపే పెద్దల అండదండలు ఉండటంతో మూవీ థియేటర్స్ లో రిలీజ్ అయ్యింది. ఇక రిలీజ్ అయిన మొదటి ఆట నుంచి ఒక వర్గం ఆడియన్స్ నుంచి ఈ సినిమాకి ఊహించని స్థాయిలో మద్దతు లభిస్తోంది. ప్రేక్షకాదరణ పెరుగుతోంది. మొదటి రోజు కంటే రెండో రోజు మరింతగా థియేటర్స్ సంఖ్య పెరగడం గమనార్హం. ఇంతకాలం తాను ఎలాంటి గుర్తింపుని అయితే ఆదా శర్మ ఆశించారో ది కేరళ స్టొరీ మూవీ అలాంటి ఇమేజ్ ని అందించింది అనే మాట వినిపిస్తోంది.

నమస్తే NRI .నెట్
World Digital News Portal For NRI Telugus

# హెచ్‌ఎండిఏ రియల్ దూకుడు....

తెలంగాణలో రియల్ ఎస్టేట్‌కు ఉన్న క్రేజీని గమనించిన ప్రభుత్వం ముఖ్యంగా హైదరాబాద్ దాని చుట్టుపరిసర ప్రాంతాల్లో ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుకుని రాష్ట్రంలో సర్కారీ ఆస్తుల అమ్మకాలకు హెచ్‌ఎండీఏ ద్వారా మరోసారి సన్నాహాలు చేపట్టింది. సుమారు రూ.5 వేల కోట్లు సమకూర్చుకోవడమే లక్ష్యంగా వివిధ ప్రాంతాల్లోని స్థలాలు, ప్లాట్లను విక్రయించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఎయిర్‌పోర్టు మార్గంలో ఉన్న బుద్వేల్‌లో భారీ లేఅవుట్ పనులు వేగంగా కొనసాగు తుండగా.. కోకాపేటలో రెండో దశ, ఉప్పల్ భగాయత్‌లో మూడో దశ ఆన్‌లైన్ బిడ్డింగ్‌కు కార్యాచరణ చేపట్టింది. మరోవైపు పోచారంలో ఏడంతస్తుల చొప్పున ఉన్న రెండు రాజీవ్ స్వగృహ టవర్లను విక్రయించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. రెండు టవర్లలో కలిపి 142 ప్లాట్లు ఉన్నాయి.

కాగా బుద్వేల్‌లో రియల్ ఎస్టేట్‌కు బాగా డిమాండ్ కనిపిస్తోందని చెబుతున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం మార్గంలో ఉండటంతో సంపన్న, ఎగువ మధ్యతరగతి వర్గాలు కూడా బుద్వేల్ హెచ్‌ఎండీఏ వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఇక్కడ సుమారు 182 ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రీన్‌ఫీల్డ్ సిటీగా అభివృద్ధి చేసేందుకు అధికారులు రూ.200 కోట్లతో పనులు ప్రారంభించారు. ఒక్కో ప్లాట్ విస్తీర్ణం 6.13 ఎకరాల నుంచి 14.58 ఎకరాల వరకు ఉంటుందని అంచనా. తొలివిడత ఇక్కడ 50 ఎకరాల్లో విక్రయాలు చేపట్టనున్నారు. బహుళ ప్రయోజనాల జోన్‌గా ఈ వెంచర్‌ను అభివృద్ధి చేస్తున్నారు. అంటే కార్యాలయ సముదాయాలు, నివాసాలు, రిటైల్, ఎంటర్‌టైన్‌మెంట్, హెల్త్‌కేర్ వంటివి అభివృద్ధి చెందడానికి ఆస్కారముంది. వేలం ద్వారా ప్లాట్లను కొనుగోలు చేసేవారికి మూడు వారాల్లో నిర్మాణ అనుమతులన్నీ మంజూరు చేయనున్నారు. ఈ భూముల విక్రయాల ద్వారా కనీసం రూ.1,300 కోట్లకు పైగా ఆదాయం రావచ్చని అంచనా వేస్తున్నారు.





కోకాపేట నియో పోలీస్ లేఅవుట్‌లో రెండో దశ ప్లాట్ల విక్రయానికి అధికారులు సన్నాహాలు చేపట్టారు. 2021 జూలైలో నిర్వహించిన మొదటి దశ వేలంలో సుమారు 49 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 8 ప్లాట్లను విక్రయించారు. ఎకరానికి రూ.25 కోట్ల చొప్పున కనీస ధర నిర్ణయించినా.. అనూహ్యమైన పోటీతో ఎకరానికి కనిష్టంగా రూ.40.05 కోట్ల నుంచి గరిష్టంగా రూ.60 కోట్ల వరకు ధర పలికింది. ఇప్పుడు కోకాపేట నియో పోలీస్ ప్రాంతంలోనే 64 ఎకరాలను విక్రయించనున్నారు. రూ.2,500 కోట్లకుపైగా రావొచ్చని అంచనా వేస్తున్నారు. ఉప్పల్ భగాయత్‌లో ఇప్పటికే రెండుసార్లు హెచ్‌ఎండీఏ ప్లాట్లను విక్రయించారు.




మెట్రోస్టేషన్‌కు అందుబాటులో ఉన్న ఈ స్థలాలకు బాగా డిమాండ్ ఉంది. ఇక్కడ మొత్తం 450 ఎకరాల్లో లేఅవుట్‌ను అభివృద్ధి చేశారు. మొదటి, రెండో దశలో ప్లాట్లను కొనుగోలు చేసినవారు పెద్ద ఎత్తున భవన నిర్మాణాలు చేపట్టారు. 2021 డిసెంబర్‌లో జరిగిన వేలంలో చదరపు గజానికి కనిష్టంగా రూ.75 వేల నుంచి గరిష్టంగా రూ.లక్ష వరకు పలికింది. ప్రస్తుతం మూడో దశలో 40 ఎకరాలను విక్రయిస్తామని, రూ.650 కోట్లకు పైగా రావచ్చని అధికారులు చెప్తున్నారు.

కాగా మరో భారీ వెంచర్‌కు హెచ్‌ఎండీఏ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఔటర్ రింగ్‌రోడ్డుకు సమీపంలో, ఎయిర్‌పోర్టు మెట్రో మార్గానికి దగ్గరలో రాజేంద్రనగర్ బుద్వేల్ వద్ద సుమారు 200 ఎకరాల్లో లేఅవుట్ అభివృద్ధికి చర్యలు చేపట్టారు. మధ్యతగతి, ఉన్నత ఆదాయ వర్గాలను లక్ష్యంగా చేసుకొని చేపట్టిన ఈ లేఅవుట్ అభివృద్ధి కోసం హెచ్‌ఎండీఏ రెండు రోజుల క్రితం టెండర్లను సైతం ఆహ్వానించింది. 200 ఎకరాల్లో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలతో పాటు విల్లాల కోసం 2 నుంచి 3 ఎకరాల ప్లాట్‌లు, మధ్యతరగతి వర్గాలను దృష్టిలో ఉంచుకొని 500 చదరపు గజాల నుంచి 600 చదరపు గజాల ప్లాట్‌ల చొప్పున ఏర్పాటు చేసేందుకు హెచ్‌ఎండీఏ అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. రాజేంద్రనగర్ నుంచి శంషాబాద్ వరకు నగరానికి దక్షిణం వైపు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్న దృష్ట్యా ఈ లేఅవుట్‌కు భారీ డిమాండ్ ఉండే అవకాశముంటుందని అంచనా వేస్తున్నారు. ఈ లేఅవుట్ ఔటర్ రింగురోడ్డుకు దగ్గర్లో ఉండడం, రాయదుర్గం నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి నిర్మించనున్న ఎయిర్‌పోర్టు మెట్రో మార్గానికి చేరువలో ఉండడంతో బుద్వేల్ లేఅవుట్ హాట్‌కేక్‌లా అమ్ముడవుతుందని అధికారులు భావిస్తున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో హెచ్‌ఎండీఏ ఎక్కడ లేఅవుట్‌లను అభివృద్ధి చేసినా కొనుగోలుదారుల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోంది. హెచ్‌ఎండీఏ స్థలాల్లో ఎలాంటి వివాదాలు లేకపోవడం, ప్రభుత్వమే అన్ని ఏర్పాట్లు చేసి ఇవ్వడం వల్ల డిమాండ్ ఎక్కువగా ఉంది. ఇటీవల మేడ్చల్, ఘట్కేసర్, బాచుపల్లి తదితర ప్రాంతాల్లో చేపట్టిన హెచ్‌ఎండీఏ స్థలాల విక్రయాలకు కొనుగోలుదారుల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. బాచుపల్లిలో చదరపు గజం అత్యధికంగా రూ.68 వేల వరకు డిమాండ్ రావడం గమనార్హం. గతంలో ఉప్పల్‌లోనూ బిల్డర్‌లు, రియల్టర్‌లు, వ్యాపారవర్గాలు, మధ్యతరగతి ప్రజలు పెద్ద ఎత్తున పోటీపడ్డారు. నగర శివారు ప్రాంతాల్లో, ఔటర్ రింగ్ రోడ్‌కు అందుబాటులో అభివృద్ధి చేస్తున్న వెంచర్‌ల పట్ల నగరవాసులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. సుమారు 500 ఎకరాల్లో కోకాపేట్‌లో అభివృద్ధి చేస్తోన్న నియో పోలీస్ లేఅవుట్ కు సైతం కొనుగోలుదారుల నుంచి ఆసక్తి కనిపిస్తోంది. నియో పోలీస్ లే అవుట్ అభివృద్ధి పనులు తుదిదశకు చేరుకున్నాయి. కోకాపేట తరువాత బుద్వేల్‌లో చేపట్టనున్న ప్రాజెక్టు అతిపెద్ద లేఅవుట్ అవుతుందని హెచ్‌ఎండీఏ అధికారి ఒకరు తెలిపారు.


BANK LOAN AVAILABLE
KAKSHAYANI
INFRA AND DEVELOPERS
కాక్షాయని లో పెట్టుబడి మీ బంగారు భవిష్యత్తుకి రాబడి....
L.P.NO. NUDA APPROVED 34/2022/1031
PROPOSED
NUDA & RERA
APPROVALS
SRIVARI PRIDE
RESIDENTIAL PLOTS & VILLAS
@ Beside Srivari Villas, Near Pottepalem, Nellore.
P.R. Enclave
RESIDENTIAL PLOTS & VILLAS
@ Opp. Govt. Polytechnic College,
Venkayya Swamy Ashramam, Nellore City.
Beautiful Investments for Peaceful Life.....
100 Acres DTCP Mega Housing Project
Bhuvaneswar Heights
Phase - 1,2,3,4&5
@ Chinna Kandukur, Yadadri Bhongiri Dist. Hyderabad.
PREMIUM VILLA PLOTS
DTCP LAYOUT
TLP No. 29/2019/DTCPO/YDRB
Surabhi gardens-1&2
Farms & Resorts @ Kolanupaka - Hyderabad.
Corporate Office : # 3-6-317, 3rd Floor, SBH Colony, Above Telangana Grameena Bank, Near L.B. Nagar Metro Station, L.B. Nagar, Hyderabad.
Branches in : Andhra Pradesh & Telangana
Call : +91 79894 12945

**BANK LOAN AVAILABLE**

LIGHTHOUSE
PROPERTIES

# మీ జ్ఞాపకాలకు మొదటి అడుగు

*Office : Raidurgam - LB Nagar - Ameenpur*

## *Plots at*
## *Pharma City & Amazon Data Center*

hmda Growing Global | DTCP APPROVED LAYOUT | TS RERA

### Glentree Pharma county
Residential Open Plots with Luxury Amenities @ Hyderabad Pharma City




**Nandiwanaparthy**
**Pharma City, Amazon Data Center**

| Total Area | Total Plots | Total Sizes |
|---|---|---|
| 36 acres | 504 | 165-638 sq.yd |

DTCP & RERA APPROVED
TLP NO : 334/2021/H RERA NO:P02400003880
TLP NO : 243/2021/HRO/H1 RERA NO:P02400003881

### COSMOPOLIS
Residential Plots



**Meerkhanpet**
**Pharma City, Amazon Data Center**

| Total Area | Total Plots | Total Sizes |
|---|---|---|
| 25.25 acres | 298 | 167-467 sq.yd |

HMDA & RERA Final Approved
LP NO: 000054/LO/PG/HMDA/2021
RERA NO: P02400002643



## *Apartments at*
## *Ameenpur, BHEL*

### VILAASAM
apartments

**Ameenpur**
**BHEL - Chanda Nagar**

2 BHK : 1100-1150 sft
3 BHK : 1500 sft

GATED COMMUNITY WITH CLUBHOUSE

| Total Area | Blocks | Floors | Flats |
|---|---|---|---|
| 1.5 Acres | 4 | Stlit + 5 | 150 |

HMDA & RERA APPROVED
RERA NO : P01100006116 P01100006117



**Manjunath Reddy Aadika**
Managing Partner

**CALL: 77 99 59 0007, 77 99 59 0009**